

అమ్మ గర్భంలో నలుసుగా మొదలై ఆపై అపురూప శిల్పంలా పండండి బిడ్డగా ఎదగడానికి మనకు నవ మాసాల గడువు ఉంటుంది. ఈ గడువు కంటే ముందుగానే పసిబిడ్డ భూమ్మీదికి వస్తే... కాల వ్యవధికి నోచని ఏదైనా అకాలమే అన్నట్టుగా.. నెలలు నిండకుండానే పుట్టినప్పుడు ఆ నవజాత శిశువులో అనేక సమస్యలు కనిపింపచే అవకాశం ఉంది. పిందె కాయగా మారడానికి..ఆపై కాయ పండుగా పరిపక్వం చెందడానికి కొంత కాలం పడుతుంది.. అలాగే పైరు ఏపుగా ఎదిగి పంటగా మారడానికి కొన్ని మాసాల కాలం పడుతుంది..అదే విధంగా గుడ్డు పొదిగి పక్షి పిల్ల బయటికి రావడానికి కొంత కాలం పడుతుంది.. ఇదే సూత్రం మనకూ వర్తిస్తుంది.. అమ్మ కడుపులో బిడ్డగా ఎదిగి పరిపూర్ణమైన శిశువుగా రూపుదిద్దుకుని ఆపై మన లోకంలోకి వచ్చేందుకు గాను నవ మాసాల గడువు ఉంది. మరి ఈ గడువుకు ముందుగానే నిర్దేశిత కాల వ్యవధికి ముందుగానే ఈ లోకంలోకి వస్తే ఆ పసిగుడ్డుకు అనేక సమస్యలు ఉంటాయని పీడియాట్రిక్ వైద్య నిపుణులు అంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 15 మిలియన్ల మంది చిన్నారులు నెలలు నిండక ముందే పుట్టారని వైద్య నివేదికలు వెల్లడిస్తున్నాయి. నేడు ప్రపంచ ప్రీ మెచ్యూర్ డే సందర్భంగా ఖమ్మంలోని ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులతో కెరటం న్యూస్ ప్రత్యేక ఇంటర్వ్యూ...

**నేడు ప్రపంచ ప్రీ మెచ్యూర్ డే**

# ప్రీటర్మ్ బేబి..

వనం నాగయ్య, కెరటం న్యూస్

## ప్రీ మెచ్యూర్ డే కు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు...



అమ్మ గర్భంలో నలుసుగా మొదలై ఆపై అపురూప శిల్పంలా పండండి బిడ్డగా ఎదగడానికి మనకు నవ మాసాల గడువు ఉంటుంది. ఈ గడువు కంటే ముందుగానే పసిబిడ్డ భూమ్మీదికి వస్తే... కాల వ్యవధికి నోచని ఏదైనా అకాలమే అన్నట్టుగా.. నెలలు నిండకుండానే పుట్టినప్పుడు ఆ నవజాత శిశువులో అనేక సమస్యలు కనిపింపచే అవకాశం ఉంది. ఒకప్పుడు నెలలు నిండని పిల్లలకు చికిత్స అంతంత మాత్రవే ఉండేవి. కానీ ఇప్పుడు అలాకాదు..ఆధునిక వైద్యంతో అన్ని రకాల రక్షణ ఏర్పాట్లు అందుబాటులోకి వచ్చాయని ఖమ్మంలోని కూరపాటి చిల్డ్రన్స్ హాస్పిటల్, శ్రీ అభయ హాస్పిటల్స్ అధినేత, ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు డా. కూరపాటి ప్రదీప్‌కుమార్ తెలిపారు. విలక్షణమైన మన ప్రకృతిలో ప్రతీ అంశానికి కాల వ్యవధి ఉంటున్నట్టే అమ్మ గర్భంలో బిడ్డగా ఎదిగి పరిపూర్ణమైన శిశువుగా రూపుదిద్దుకుని ఆపై మన లోకంలోకి రావడానికి నవ మాసాల సమయం పడుతుందని డా. ప్రదీప్ కుమార్ అన్నారు. అలాకాకుండా 9 నెలలకు ముందే ఆ పసిగుడ్డు ఈ లోకంలోకి వస్తే వచ్చే సమస్యలు అనేకం ఉన్నాయని పీడియాట్రిక్ వైద్య నిపుణులు అభిప్రాయపడు తున్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 17న ప్రపంచ ప్రీమె చ్యూరిటీ డే జరుపుకుంటారని ఆయన తెలిపారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా ముందస్తు జననం, నెలలు నిండని శిశువులు, వారి కుటుంబాల ఆందోళనల గురించి అవగాహన కల్పించడా నికి ఈ రోజు జరుపుకుంటారని డా. ప్రదీప్ కుమార్ సూచిం చారు. ప్రతి సంవత్సరం సుమారుగా 15 మిలియన్ల మంది పిల్లలు ముందస్తుగా పుడుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా జన్మించిన మొత్తం 10 మంది శిశువులలో ఒకరు ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లల మరణా లకు అకాల పుట్టుక ప్రధాన కారణం నెలలు నిండని జననమే కారణం. 2008లో యూరోపియన్ మాతృ సంస్థలచే నవంబర్ 17న ముందస్తు జననం కోసం మొదటి అంతర్జాతీయ అవగా హన దినం రూపొందించబడింది. దీనిని 2011 నుండి ప్రపంచ ప్రీమెచ్యూరిటీ డేగా సుమారు వంద దేశాల్లో ప్రీ మెచ్యూర్ డే ను జరుపుకుంటున్నారని డా. ప్రదీప్ కూరపాటి తెలిపారు.

**- డా.ప్రదీప్ కూరపాటి, ప్రముఖ పీడియాట్రిక్ వైద్య నిపుణులు**

## ప్రపంచంలో 15 మిలియన్ల మంది పిల్లల ముందస్తు జననం

### ప్రి మెచ్యూర్ బేబీస్ సంరక్షణ చాలా కీలకం..



నెలలు నిండక ముందే పుట్టినవారు చాలా సున్నితంగా ఉంటారు. కంటికి రెప్పలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. ముఖ్యంగా ఇన్‌ఫెక్షన్లు తలెత్తకుండా చూసుకోవటం చాలా కీలకమని ఖమ్మంలోని ప్రముఖ వైద్యశాల యలమంచిలి పాలీ క్లినిక్ పీడియాట్రిక్ వైద్య నిపుణురాలు డా. యలమంచిలి నాగమణి అన్నారు. నెలలు నిండకుండానే పుట్టే శిశువుల శరీర భాగాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చెందవు. బిడ్డ పుట్టిన వెంటనే.. ఆస్పత్రిలో బిడ్డను జాగ్రత్తగా చూసుకుంటారు..బిడ్డను ఇంక్యుబేటర్ ఇంక్యుబేటర్‌లో ఉంచి చికిత్స అందిస్తారు. బిడ్డను హాస్పటల్ నుంచి.. ఇంటికి తీసుకువెళ్లిన తర్వాత కూడా.. కొన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని డా. నాగమణి సూచించారు. నెలలు నిండకుండా అంటే... 23, 24, 25, 27, 34...ఇలా 40 వారాల లోపే పుట్టే పిల్లలందరినీ ప్రి మెచ్యూర్ బేబీస్‌గానే పరిగణించాలని ఆమె అన్నారు. అయితే 37 వారాలకంటే ముందు పుట్టే పిల్లలు 'ప్రి మెచ్యూర్ 'కోవలోకి వస్తే, 28 వారాల లోపే పుట్టే పిల్లలు 'ఎక్స్‌ట్రీమ్ ప్రి మెచ్యూర్' కోవకు చెందుతారని ఆమె తెలిపారు. నెలలు నిండకుండా పుట్టిన పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని డా. నాగమణి యలమంచిలి హెచ్చరిస్తున్నారు.

**- డా. యలమంచిలి నాగమణి, సీనియర్ పీడియాట్రిక్ వైద్య నిపుణులు**



### శుభ్రంగా ఉంచుకోవాలి...

ప్రి మెచ్యూర్ బేబీస్ ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రముఖ పీడియాట్రిక్ వైద్యనిపుణులు, అంకుర హాస్పిటల్స్ వైద్యులు డా.రాకేష్ తెలిపారు. గది శుభ్రంగా ఉండేలా చూసుకోండి. చేతులు శుభ్రం చేసుకోకుండా ఎవరూ బిడ్డను ముట్టుకోకూడదు. వారికి కాజల్ వంటి కాస్మెటిక్స్‌ని ఉపయోగించకపోవడమే మంచిది. ఇవి వాడడం వల్ల కంటికి సంబంధించిన ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది. పెర్ఫ్యూమ్స్ వాడడం వల్ల శ్వాస సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది. నెలలు నిండక ముందు జన్మించిన పిల్లల్లో ప్రయాణాలు చేసేటప్పుడు రిఫ్లక్స్ సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, బిడ్డ పుట్టిన మొదటి ఆరు నెలల వరకు ఎలాంటి ప్రయాణాలు చేయకపోవడమే మంచిదని డా.రాకేష్ తెలిపారు. ఇక బిడ్డ కోసం ఒక థర్మామీటర్, నెబ్యులైజర్‌ని పక్కన పెట్టుకోవడాన్ని మర్చిపోవద్దు. సాధారణంగా నెలలు నిండక ముందే పుట్టిన పిల్లలు తక్కువ బరువు ఉంటారు. కాబట్టి వారి శరీర ఉష్ణోగ్రతలో హెచ్చుతగ్గులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. వారికి రోజూ స్నానం చేయించకూడదని తెలిసారు.

**- డా. రాకేష్, అంకుర హాస్పిటల్స్ పీడియాట్రిక్ వైద్యనిపుణులు**

### టెంపరేచర్ మేయిన్‌టేన్ చేయండి..



మీ బిడ్డ సౌకర్యవంతమైన, సురక్షితమైన ఉష్ణోగ్రతలో ఉండేలా చూసుకోవాలని పీడియాట్రిక్ వైద్య నిపుణులు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్ డా.బాబూ రత్నాకర్ తెలిపారు. మీ బిడ్డ చేతులకు, కాళ్లకు గ్లౌజ్‌లు వేయండి. మెత్తని దుప్పటి కప్పండి. అవసరమైనప్పుడు వాటిని తీసేయండి. ఎక్కువ లేయర్ల దుప్పటి వేయకూడదని గుర్తుంచుకోవాలని డా.బాబూ రత్నాకర్ తెలిపారు. ఇలా చేస్తే బిడ్డకు చాలా వేడిగా ఉంటుంది. డిజిటల్ థర్మామీటర్‌తో శిశువు ఆక్సిలరీ ఉష్ణోగ్రత 36.5–37.3 (97.6–99.1) ఉండేలా జాగ్రత్త పడాలని ఆయన అన్నారు. గది ఉష్ణోగ్రత 20–23 ఉండేలా చూసుకోండి. గది టెంపరేచర్ తక్కువగా ఉంటే హీటర్ పెట్టి.. ఉష్ణోగ్రత నిర్వహించాలని డా.బాబూ రత్నాకర్ తెలిపారు. నవజాత శిశువుల్ని సంరక్షించడానికి 'కంగారూ మదర్ కేర్' పద్ధతిని చాలా బాగా పనిచేస్తుంది.

**- డా.బాబూ రత్నాకర్, పీడియాట్రిక్ వైద్య నిపుణులు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ ప్రొఫెసర్**